# సుగుణ హాస్పిటల్స్‌లో వైద్య శిబిరం సక్సెస్





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం చర్చికాంపౌండ్ రోడ్‌లోని సుగుణ హాస్పిటల్స్‌లో శనివారం నిర్వహించిన ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం విజయవంతం అయింది. ఉమ్మడి జిల్లాకు చెందిన సుమారు యాభై మందికి పైగా సంతానం లేని దంపతులు ఈ వైద్య శిబిరంలో పాల్గొని తమ ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకున్నారని సుగుణ హాస్పిటల్ వైద్యురాలు డా. సుగుణ, హాస్పిటల్ మేనేజ్‌మెంట్ ధనాల ప్రసాద్ తెలిపారు. హైదరాబాద్ నగరానికి చెందిన అవిర ఫెర్టిలిటీ సెంటర్ సీనియర్ గైనకాలజిస్ట్, ఐవీఎఫ్ నిపుణురాలు డా.విజయరెడ్డి స్వయంగా మెడికల్ క్యాంప్‌కు వచ్చి సంతానం లేని దంపతులకు కౌన్సిలింగ్‌తో పాటు వైద్య పరీక్షలు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ నిర్వహించారని డా. సుగుణ, ప్రసాద్ తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ వైద్య శిబిరంలో జిల్లా ప్రజలనుండి తొలి రోజున మంచి స్పందన లభించిందన్నారు. వివాహమై ఏండ్లు గడుస్తున్నా, సంతానం లేక మానసికంగా కుంగిపోతున్న దంపతుల కోరిక తీర్చి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలన్న మంచి ఆశయంతో ఈ



SUGUNA HOSPITAL
BEST CARE,BEST SERVICE

ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించినట్లు వారు మీడియాకు తెలిపారు. రాబోవు రోజుల్లో మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించి జిల్లా ప్రజలకు సేవలు అందిస్తా మన్నారు.

**సంతాన సాఫల్యతలో విప్లవాత్మక మార్పులు..డా. విజయ రెడ్డి, ఐవీఎఫ్ నిపుణురాలు**

శనివారం ఖమ్మంలోని సుగుణ హాస్పిటల్‌లో సంతానంలేని దంపతులకు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా జరిగిందని హైదరాబాద్ అవిర ఫెర్టిలిటీ సెంటర్ వైద్య నిపుణురాలు, సీనియర్ గైనకాలజిస్ట్ డా. విజయరెడ్డి అన్నారు. వివాహం జరిగిన తరువాత ఏ ఆడబిడ్డ అయినా తల్లి కావాలని అనేక కలలు కంటుందనీ, కానీ వివిధ కారణాలతో వారి కల నెరవేరక పోగా, ఏండ్లు గడుస్తున్నా సంతానం లేక మానసికంగా కుంగి పోయి సమాజంలో వెలితిగా బతుకుతున్న సుమారు పది వేలకుపైగా దంపతులకు తమ హాస్పిటల్ ద్వారా సంతాన భాగ్యం కలిగించామనీ, ఇటీవల సంతాన సాఫల్యతలో విప్లవాత్మక మార్పులు చోటుచేసు కున్నాయని హైదరాబాద్ అవిర ఫెర్టిలిటీ సెంటర్ వైద్య నిపుణురాలు, సీనియర్ గైనకాలజిస్ట్ డా. విజయరెడ్డి అన్నారు. ప్రస్తుతం ఐయూఐ, ఐవీఎఫ్ తరువాత మరింత ఆధునిక పద్ధతుల్లో 'ఇక్సీ..' పద్ధతి అందుబాటులోకి వచ్చిందని డా.విజయ రెడ్డి అన్నారు. ఈ పద్ధతిలో దంపతుల్లో ఇద్దరికి సంబంధించిన ఒక్కో కణం దొరికినా చాలు వాటిని ఎంబ్రియాలజీ ల్యాబ్‌లో ప్రాసెస్ చేసి గర్భంలో ప్రవేశపెట్టడం ద్వారా సంతానం లేని వారికి ఎక్కువ సక్సెస్ రేటుతో సంతాన భాగ్యం కలిగించ వచ్చని డా.విజయరెడ్డి అన్నారు. ఫెర్టిలిటీ ప్రాసెస్‌లో ఆరోగ్య వంతమైన దంపతులు ఐయూఐ పద్ధతి ద్వారా సునాయాసంగా సంతానం పొందవచ్చన్నారు. ఐవీఎఫ్ ద్వారా కొంత మంది మహిళల్లో ట్యూబ్స్ మూసుకుపోయిన వారికి సంతానం కలిగించేందుకు ఈ పద్ధతి ఉపయోగిస్తామన్నారు. ఇక ఇటీవల 'ఇక్సీ' పద్ధతి ద్వారా ఫెర్టిలిటీ ప్రక్రియలో ఇది సరికొత్త విప్లవాత్మక



మార్పులు అని చెప్పారు. ఈ పద్ధతిలో సెమెన్ కౌంట్ తక్కువ ఉన్నా, ట్యూబులు మూసుకుపోయినా, అనుకున్న స్థాయిలో ఎగ్స్ రిలీజ్ లేకపోయినా ఒక్క ఎగ్ దొరికినా 'ఇక్సీ..' పద్ధతిలో ఎంబ్రియాలజిస్టులు ల్యాబ్‌లో ఆధునిక పద్ధతిలో ప్రాసెస్ చేసి తరువాత నేరుగా మహిళ గర్భంలో ఇంజెక్ట్ చెయ్యడం ద్వారా గర్భం దాల్చే అవకాశం ఉందన్నారు. మంచి సక్సెస్ రేటుతో విజయం సాధించవచ్చన్నారు.

